నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం, మార్చి 16 2025 పేజీలు 8
గుంటూరు పల్నాడు




# విద్యుత్ కాంతుల్లో వెలిగిన అమరావతిలోని శ్రీవారి కళ్యాణ వేదిక

- పులకించిన అమరావతి
- పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు దంపతులు
- తన్మయత్వంలో ముంచెత్తిన అన్నమయ్య కీర్తనలు
- అజరామరంగా బాసిల్లిన అమరావతి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

అమరావతిలోని వెంకటపాలెంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన శ్రీనివాస కల్యాణం సందర్భంగా టిటిడి ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలతో శోభాయమానంగా విరాజిల్లుతోంది. ఆలయం చుట్టూ ఏర్పాటుచేసిన దేవతామూర్తుల విద్యుత్ దీపాల కటౌట్లు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

వార్త 3లో...
















# గుంటూరు నగర మేయర్ కావటి రాజీనామా

- అవమానాలు తట్టుకోలేకనే మేయర్ పదవికి రాజీనామా చేశా
- జగన్ తోనే ఉంటా.. వైసీపీ లోనే కొనసాగుతా..
- కలెక్టరికి రాజీనామా లెటర్ పంపాను.
- జీఎంసీ ఉద్యోగి కొడుకునై ఉండి అదే జీఎంసికి మేయర్‌గా పనిచేయడం ఆనందంగా ఉంది..
- విలేకరుల సమావేశంలో మేయర్ కావటి మనోహర్ నాయుడు



**గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :**

కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై వైసిపి ప్రభుత్వం ప్రజల్లోకి ఎప్పటికప్పుడు తీసుకెళ్తూనే ఉందని, డిప్యూటీ మేయర్ వజ్రబాబు అడిగిన ప్రశ్నకి సమాధానం కమిషనర్ చెప్పకపోగా సభ నుండి అర్ధాంతరంగా వెల్లిపోయి, ఓటమి ప్రభుత్వం సహకారంతో తమపై వ్యక్తిగత కక్షలకు, అవమానాలు చేస్తూ, ప్రోటోకాల్ తొలగించి, కుట్రలకు, పాల్పడుతున్నారని గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర నాయుడు కమిషనర్ దుందడుగు వ్యవహారం పై ఆరోపణల వర్షం గుర్తించారు. కూటమి ప్రభుత్వం వేధింపులు కమిషనర్ అవమానాలు తట్టుకోవాలని ఇకనే రాజీనామా చేస్తున్నట్లు శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వ్యతిరేకరుల సమావేశంలో రాజీనామా విషయాన్ని ప్రకటించారు. మేయర్ హెూదాలో కమిషనర్ కి ఫోన్ చేసి సభను యధాతధంగా నడిపించమంటూ కమిషనర్ ని అడిగినా అతను పట్టించుకునే పరిస్థితుల్లో లేకుండా పోయారు.కౌన్సిలింగ్ సమావేశం 10న నిర్వహించమని కమిషనర్ కు లెటర్ రాయడం జరిగింది. నేను 10 రోజులు ముందే కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించమని లెటర్ రాశాను.పట్టభద్రుల ఎన్నికలను అడ్డుపెట్టుకొని ఎలక్షన్ కోడ్ తో సుమారు రెండు నెలల పాటు కమిషనర్ నన్ను చాలా బాధపరచారు.ఈనెల 6వ తారీఖున కమిషనర్ కు కౌన్సిలింగ్ సమావేశం నిర్వహిద్దామని తెలియపరిచాను. వాయిదా పడ్డ సమావేశంను 12, 13 తారీకులలో నిర్వహించమని తెలిపరిచాను.కానీ ఇంతవరకు కౌన్సిలింగ్ సమావేశం పెట్టకుండా తార్చార్యం చేస్తున్నారు.కౌన్సిలింగ్ సమావేశం పెడితే

మిగతా 3లో

## మహిళలకు భరోసాగా నిలచిన చంద్రన్నకు మహిళా లోకం జేజేలు పలుకుతుంది

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

మహిళల సాధికారతకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో మహిళలకు ఒక అన్నగా..ఒక కుటుంబ పెద్దగా ఇచ్చిన భరోసాకు మహిళా లోకం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి అన్నారు. ఈ సందర్బంగా ఆమె శనివారం మాట్లాడుతూ ప్రతిఒక్క మహిళ తన సొంత కాళ్ళపై నిలబడే విధంగా ఆర్థిక పరిపుష్టతకు అలాగే కుటుంబానికి అండగా నిలబడే విధంగా.. పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు సీయం చంద్రబాబు ప్రకటించడం మహిళలకు ఎంతో శుభ పరిణామమని తెలిపారు. ఈ ఏడాది కాలంలో 1,75,000 మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్న లక్ష్యంతో ప్రపంచంలోని అత్యున్నత సంస్థలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలియజేశారని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మహిళాభివృద్ధికి ఆనాడు బీజం వేసిన డ్వాక్రా సంఘాల అడుగులు. నేడు మహిళల భరోసాకు బాసటగా నిలిచాయని కొనియాడారు. అదే స్ఫూర్తితో ప్రతి కుటుంబంలో మహిళలకు అండగా.. ఆర్థిక బలం చేకూర్చే విధంగా అనేక కార్యక్రమాలు రూపకల్పన చేస్తున్నామని సీయం చంద్రబాబు తెలియజేశారని పేర్కొన్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మహిళలకు అన్న ఎన్టీఆర్ ఆస్థిలో సమాన వాటా ఇచ్చారని గుర్తు చేశారు. ఇక అభివృద్ధిలో కూడా పోటీపడే విధంగా ముందుకు వెళుతున్నట్లు సీయం చంద్రబాబు తెలిపారన్నారు. అందుకు ప్రభుత్వ అండదండలు మహిళా లోకానికి అందించడం ఆంధ్ర రాష్ట్ర మహిళలకు గొప్ప వరంగా భావించవచ్చునని తెలిపారు. మహిళల రక్షణతో పాటు మహిళలకు అన్ని విధాల ప్రభుత్వం చేదోడు వాదోడుగా ఉండటం మనం గెలిపించుకున్న ప్రభుత్వానికి మన కలలను సాకారం చేయడం గొప్ప వరంగా చెప్పవచ్చునని తెలియజేసారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్.. ఐటీ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆలోచనలు నేపథ్యమే మహిళల ఆర్థిక బలంగా భరోసాగా.. మాలాంటి మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానంగా.. దళిత మహిళలకు గొప్ప సువర్ణ అవకాశాలను ఇవ్వడం కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. రాబోయే కాలంలో శాసనసభ స్థానాల పునర్విభజన తర్వాత 75 మంది మహిళలు శాసనసభ్యులుగా ఉంటారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పడం మాలాంటి యువ మహిళా నేతలకు స్ఫూర్తి అని అభివర్ణించారు. అందుకే ప్రతి ఒక్క దళిత మహిళ మరియు మహిళలు అందరు కూడాను సీయం చంద్రబాబు స్ఫూర్తితో కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ఆదరించి ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారతకు మహిళా రక్షణకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకొని అభివృద్ధి దిశగా తమ యొక్క రాజకీయ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని మానుకొండ జాహ్నవి తెలియజేశారు.

## డ్రగ్స్ వద్దు బ్రో



### నరసరావుపేట వన్‌టౌన్ పరిధిలో డ్రగ్స్ అవగాహనా కార్యక్రమం

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:**

పల్నాడు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కంచి శ్రీనివాసరావు, ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు, నరసరావుపేట వన్‌టౌన్ పరిధిలో డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం యువత, ప్రజలకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన పరిణామాల గురించి అవగాహన కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా నరసరావుపేట వన్‌టౌన్ పోలీసులు అధికారి ఎం.వీ.చరణ, మాట్లాడుతూ మాదకద్రవ్యాల విపత్తును సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వివరించారు. తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, కమ్యూనిటీ నాయకులు కలిసి యువతను సరైన మార్గంలో నడిపించాలని సూచించారు. డ్రగ్స్ సరఫరాదారులపై, వినియోగ దారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు చురుకుగా పాల్గొని డ్రగ్స్-ఫ్రీ సమాజం సాధనలో తమ అంకితభావాన్ని వ్యక్తపరిచారు. వాస్తవ సంఘటనల పరిశీలన, ఉపన్యాసాల ద్వారా యువతలో అవగాహనను పెంచే ప్రయత్నం జరిగింది. పల్నాడు జిల్లా పోలీస్ విభాగం డ్రగ్స్ సమస్యను నిర్మూ లించడానికి కట్టుబడి ఉంది. ప్రజలు తమ పరిసరాల్లో మాదకద్రవ్యాల అక్రమ చలనం గురించి పోలీస్ హెల్ప్‌లైన్ 100, 1972 ద్వారా సమాచారం అందించి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహిళా హక్కుల కోసం పోరాడే ఏకైక మహిళా సంఘం ఐద్వా ఒక్కటే



గుంటూరు మేజర్ న్యూస్: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భవించి 44 సంవత్సరాలు అయిన సందర్భంగా పాత గుంటూరు శ్రామిక నగర్ లో ఐద్వాజెండా ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్ అరుణ సంఘం ఏర్పడ డానికి పాత తరం నాయకుల స్ఫూర్తి మరువలేనిది అన్నారు. మానికొండ సూర్యావతి, కొమర్రాజు అచ్చమాంబ, మల్లు స్వరాజ్యం, మోటూరు ఉదయం, భిక్షావతి లాంటి మహిళా నాయకులు మహిళల హక్కుల కోసం ఆస్తి హక్కు, కోసం ఓటు హక్కు కోసం, గృహహింస చట్టం కోసం మరుగుదొడ్ల నిర్మాణం లాంటి సమస్యల పైన ఎన్నో పోరాటాలు చేశారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారు. దేశవ్యాప్తంగా కోటి సభ్యత్వంతో రాష్ట్రంలో 2.30 లక్షలగా సభ్యత్వం ఉందని మహిళల సమస్యలపై మహిళలపై జరుగుతున్న అకృత్యాలు దాడులు, గృహహింస, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, అనేక పోరాటాలు చేస్తున్నామని ప్రజలపై వేసే భారాలకు, వ్యతిరేకంగా వ్యతిరేకంగా ,అధిక ధరలకు వ్యతిరేకంగా సంఘం పనిచేస్తుందని అన్నారు. సంఘం నిర్వహించే కార్యక్రమాల్లో స్థానిక ప్రజలందరూ పాల్గొని సమస్యలపై పోరాడాలని భాగస్వామ్యం అవ్వాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్షులు జి. రమణ ,ఎం కృష్ణకుమారి, వి. ఆదిలక్ష్మి, కుమారి, శివమ్మ, అంకమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధితో రైతులకు మేలు



వినుకొండ మేజర్ న్యూస్:- పాడి పరిశ్రమ అభివృద్ధితో రైతులకు మేలు చేకూరుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ టి. దామోదర్ నాయుడు అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశు సంవర్ధకశాఖ డైరెక్టర్ డాక్టర్ టి. దామోదర్ నాయుడు వినుకొండ ప్రాంతీయ పశు వైద్య శాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కే. కాంతారావు మరియుస్థానిక పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి సరోజా దేవి మరియు మండల పశువైద్యాధికారి డాక్టర్ శివాజీ మరియు పశు వైద్య సిబ్బందితో సమీక్షను నిర్వహించారు.ఈ సమీక్షలో ప్రస్తుతం జరుగుతున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, 2024 పశు గణాంకాల వివరములు, పశు బీమా ప్రగతి, మరియు బ్రూసెల్ల వ్యాధి నిరోధక టీకాలు మరియు పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం రికార్డులు తనిఖీ చేశారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమాలన్నింటినీ రైతులకు సక్రమంగా అందజేసి పాడి పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడాలని మరియు పాడి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తోడ్పాటును అందించాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ భూతానికి స్వస్తి చెప్పాలి





నూజెండ్ల మేజర్ న్యూస్:-మండలంలోని అన్ని గ్రామ పంచాయ తీలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వరదా సుబ్బారావు పాల్గొని విద్యార్థులచే ర్యాలీ, మానవహారం నిర్వహించి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్లొగన్స్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. సింగల్ యూస్ ప్లాస్టిక్ బ్యాగులకు స్వస్తి చెప్పి కాటన్, పేపర్ కవర్లను వాడాలని సూచించారు. అనంతరం పార్కును సందర్శించి పార్క్‌లో ఉన్న ప్లాస్టిక్ కవర్లను తొలగించడం జరిగింది. టీ షాపులు, కిరాణా షాపులు దగ్గరికి వెళ్లి ప్లాస్టిక్ కవర్లను ప్లాస్టిక్ టీ గ్లాసులను వాడవద్దుని అలా వాడినవారిపై జరిమానాలు విధించ డం జరుగుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర, ఏపీవో ఆంజనేయరాజు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వంటేరు శ్రీనివాసరావు స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, పంచాయతీ కార్యదర్శి లాలు, సచివాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఉప లోకాయుక్త ఆంధ్రప్రదేశ్ అధికారి పి .రజిని.



దుగ్గిరాల మేజర్ న్యూస్ దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మ వారిని శుక్రవారం ఉప లోకాయుక్త ఆంధ్రప్రదేశ్ అధికారి పి. రజిని దర్శించుకున్నారు. తదుపరి పునర్ నిర్మాణంలో ఉన్న దేవ స్థానమును పరిశీలించారు. ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి చిత్రపటంను తీర్థ ప్రసాదములను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి, రెవెన్యూ అధికారులు, అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంతుల్లో వెలిగిన అమరావతిలోని శ్రీవారి కల్యాణ వేదిక

(మొదటి పేజీ తరువాయి)

శ్రీవారి ఆలయ ప్రాంగణం చుట్టూ మొత్తం 17 విద్యుత్ దీపాల కటౌట్లు ఏర్పాటుచేశారు. వీటిలో దశావతారమూర్తి, ఆభరణాల వేంకటేశ్వరుడు, మహావిష్ణువు, లక్ష్మీ వేంకటేశ్వరస్వామి, స్వామివారి పాదాలు, శంఖుచక్ర నామాలు, పద్మావతి వేంకటేశ్వరుడు, లక్ష్మీదేవి, గోపాలకృష్ణుడు, ఆదిశేషుడు, పద్మావతి ఆనందనిలయం ఉన్నాయి. ప్రవేశద్వారాల వద్ద స్వాగత ఆర్చీలు, రోడ్డుకు ఇరువైపులా 60 ఎల్ఈడి తోరణాలతో శోభాయమానంగా అలంకరించారు. నమూనా ఆలయ గోపురం, ఆనందనిలయం, ప్రాకార మండపాన్ని 5 వేల ఫ్లడ్ లైట్లు, ఎల్ఈడి లైట్లతో అద్భుతంగా అలంకరించారు.

### సప్త ద్వారాలతో వైకుంఠాన్ని తలపించిన శ్రీవారి కల్యాణవేదిక

వెంకటపాలెం శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో టిటిడి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కల్యాణవేదిక సప్త ద్వారాలు, ఆనంద నిలయంతో వైకుంఠాన్ని తలపిస్తోంది. రంగురంగుల పుష్పాలు, ఫలాలతో చూపరులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. చల్లటి సాయంత్రం వేళ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి కల్యాణాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తులు ఫలపుష్పాల అలంకరణ చూసి ముగ్ధులయ్యారు. చెరుకులు, టెంకాయపూత, అరటి ఆకులు, మామిడాకులు, మామిడికాయలు, ఆఫ్రికన్ ఆరంజ్, గ్రీన్ ఆపిల్, రెడ్ ఆపిల్, నలువు, ఆకుపచ్చ ద్రాక్ష, దోస, మొక్కజొన్న తదితర ఫలాలు, నీలం ఆర్కిడ్, రెడ్ ఆంథూరియం తదితర విదేశీ జాతుల పుష్పాలతో కల్యాణవేదికను అలంకరించారు.

### తన్మయత్వంలో ముంచెత్తిన 'అన్నమయ్య సంకీర్తనలు'

వెంకట పాలెం శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలోని శ్రీవారి కల్యాణ వేదిక వద్ద శనివారం సాయంత్రం చెన్నైకి చెందిన ప్రముఖ గాయకులు శ్రీమతి నిత్యశ్రీ మహదేవన్, ప్రియా సిస్టర్స్ ఆలపించిన సంకీర్తనలతో అమరావతి ప్రజలు తన్మయత్వం చెందారు.

ఇందులో భాగంగా శ్రీమతి నిత్యశ్రీ మహదేవన్ " శ్రీమన్నరాయణ, తిరుపతి వెంకటరమణ., శ్రీనివాస తిరువెంకట ముడయనే, కురై ఒంద్రుమ్ ఇల్లై, నమో నమో రఘుకుల నాయక" తదితర కీర్తనలను సుమధురంగా ఆలపించారు.

### శ్రీ వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు

వెంకటపాలెం శ్రీ వేంకటేశ్వరస్వామివారి కల్యాణోత్సవం సంద ర్భంగా శనివారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌనారా చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిం చారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడినుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి కల్యాణ వేదిక వద్దకు చేరుకుని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



### భక్తులను అలరించిన శ్రీవారి కల్యాణం

శ్రీనివాస కల్యాణానికి ఏపీ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. పాల్గొన్నారు శ్రీవారి ఆలయం నుండి సతీసమేతంగా కల్యాణానికి పట్టు వస్త్రాలు తీసుకుని వచ్చి స్వామివారికి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్పించారు 27 వేల మంది భక్తులు శ్రీనివాస కల్యాణం వీక్షించేలా ఏర్పాట్లు చేశారు.- అమరావతి పరిసర ప్రాంతాల నుండి శ్రీనివాస కల్యాణానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం 300 బస్సులు ఏర్పాటు. చేశారుతిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణం నిర్వహించారు కల్యాణోత్సవానికి విచ్చేసిన తిరుమల పెద్ద జీయర్ స్వామి, చినజీయర్ స్వామి, అహోబిల మఠాధిపతి రామానుజ జీయర్ స్వామి, శివ స్వామి. వ్యాఖ్యానం చేసిన పంచ సహస్రావధాని మేడసాని మోహన్, ప్రముఖ భగవద్గీత ఉపన్యాసకులు గంగాధరశాస్త్రి.చెన్నైకు చెందిన ప్రముఖ గాయకురాలు నిత్యశ్రీ మహదేవన్, ప్రియా సిస్టర్స్ సంకీర్తనా గానంతో తన్మయత్వంతో మునిగిన భక్తజనం4 టన్నుల పుష్పాలు, 30 వేల కట్ ఫ్లవర్స్, వివిధ రకాల ఫలాలతో కల్యాణ వేదిక అలంకరణ. చెరుకులు, కొబ్బరిపూత, అరటి ఆకులు, మామిడికాయలు, ఆఫ్రికన్ ఆరంజ్, గ్రీన్ ఆపిల్, రెడ్ ఆపిల్, నలువు, ఆకుపచ్చ ద్రాక్ష, దోస, మొక్కజొన్న, తదితర ఫలాలు, నీలం ఆర్కిడ్, రెడ్ ఆంథూరియం తదితర విదేశీ జాతి పుష్పాలతో కల్యాణ వేదిక అలంకరణ.విద్యుత్ కాంతులతో వెలిగిపోయిన కల్యాణ వేదిక. 17 దేవతామూర్తుల విద్యుత్ దీపాల కటౌట్లు ఏర్పాటు. దశావతారమూర్తి, ఆభరణాల వేంకటేశ్వరుడు, మహావిష్ణువు, లక్ష్మీ వేంకటేశ్వర స్వామి, స్వామివారి పాదాలు, శంఖుచక్ర నామాలు, పద్మావతి వేంకటేశ్వరుడు, లక్ష్మీదేవి, గోపాల కృష్ణుడు, ఆది శేషుడు, పద్మావతి ఆనంద నిలయం రూపాలతో కటౌట్లు ఏర్పాటు. ప్రవేశ ద్వారాల వద్ద స్వాగత ఆర్చీలు, రోడ్డుకు ఇరువైపులా 60 ఎల్ఈడీ తోరణాలు అలంకరణ. నమూనా ఆలయ గోపురం, ఆనంద నిలయం, ప్రాకార మండపాన్ని 05 వేల ఫ్లడ్ లైట్లు, ఎల్ఈడీ లైట్లతో అలంకరణ. ఇందుకోసం 25 జనరేటర్స్ ఏర్పాటు. ప్రత్యక్ష ప్రసారాలు వీక్షించేందుకు వీలుగా 18 పెద్ద ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు.టీటీడీ అన్న ప్రసాద విభాగం ఆధ్వర్యంలో అమరావతి అక్షయ ఫౌండేషన్ వారు 40వేల పులిహోర, 40వేల పెరుగన్నం, 40వేల రవ్వ







కేసరి, 40వేల స్వీటు ప్యాకెట్లు భక్తులకు పంపిణీ. తిరుమల శ్రీవారి ఆలయం నుండి తీసుకువచ్చిన 50వేల చిన్న లడ్డూలను కల్యాణానికి విచ్చేసిన భక్తులకు పంపిణీ. భక్తులకు సేవలందించిన 1500 మంది శ్రీవారి సేవకులు. అన్న ప్రసాదం, ఆరోగ్యశాఖ, విజిలెన్స్ విభాగాలకు సంబంధించి భక్తి శ్రద్ధతో, క్రమశిక్షణతో భక్తులకు సేవలందించిన శ్రీవారి సేవకులు. భక్తులకు శ్రీవారి లడ్డూ, పసుపు, కుంకుమ ప్యాకెట్, పసుపు దారం, కంకణాలు, శ్రీవారి పుస్తక ప్రసాదం, కల్యాణోత్సవం అక్షింతలు కలిపి ఉన్న బ్యాగులను పంపిణీ చేసిన శ్రీవారి సేవకులు. భక్తులకు తిరునామధారణ చేసిన 150 మందికిపైగా శ్రీవారి సేవకులు. శనివారం సాయంత్రం నుండి గ్యాలరీల్లో ఉన్న భక్తులకు తాగునీరు, మజ్జిగ, అన్న ప్రసాదాలు పంపిణీ చేసిన శ్రీవారి సేవకులు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ద్వార సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ.

---

# గుంటూరు నగర మేయర్ కావటి రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

బుడమేరకు సంబంధించిన అవినీతి గురించి చర్చిస్తాము అన్న భయంతో కమిషనర్ సమావేశం పెట్టకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. జిఎంసి ఏర్పడినప్పటినుంచి ఎవరికీ జరగని అవమానం మేయర్ గా నాకు జరిగింది. సమావేశం ఎప్పుడు పెట్టిన మేయర్, కమిషనర్ కలిసి నిర్ణయం తీసుకోవాలని ఏజెండాలో ఉంది కానీ వాటిని కమిషనర్ తుంగలో తొక్కారు.రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తూ ఉంది. అధికారులను అడ్డుపెట్టుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను రెడ్ బుక్ పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తుంది. గతంలో 10 లక్షల మంది పైచిలుకు జనాభా ఉన్న నగరంలో అభివృద్ధి చేసిన అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ బూర్ల రామాంజనేయులు అంటున్నారు. మా మీద లేని పోనీ అబద్ధాలు చెప్పి ప్రజల్లో మామీద ఉన్న నమ్మకాన్ని పోగొట్టే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుంది. కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి మాకు అవమానాలు జరుగుతూనే ఉన్నాయి. నేను నా ఛాంబర్ కు వెళ్లాలంటే నా ఛాంబర్ ఎప్పుడూ తాళాలు వేసే ఉంటాయి.నేను ఛాంబర్ లో ఉండాలంటే కమిషన్ నీ తాళాలు అడుక్కొనే పరిస్థితికి వచ్చింది అంటే కూటమి ప్రభుత్వం వ్యవస్థని ఎంత దుర్వినియోగం చేస్తుందో ఇట్టే అర్థమవుతుంది అని అన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మంచి మెజారిటీతో మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల్లో ఉంది. కేంద్రమంత్రి, ఎమ్మెల్యేలు అందరు కలిసి మార్కెట్లో కూరగాయలనుకున్నట్టుగా మా కార్పొరేటర్లను కొన్నారు.కేంద్రమంత్రి బాగా చదువుకున్న వ్యక్తి. మంచి ఆలోచనతో గుంటూరుకి వచ్చారు. గుంటూరుకి మంచి గౌరవం మంచి పేరు తీసుకొస్తారని అనుకున్నాను. కానీ ఎమ్మెల్యేల అతనిని తప్పుదోవ పట్టించారు. స్టాండింగ్ కమిటీ ని న్యున్నుకుని విజయం సాధించినట్టు కేకులు కట్ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. మా వాళ్లను బెదిరించి కేసులు పెడతామని భయభ్రాంతులకు గురి చేసి మా కార్పొరేటర్లను లోపరచుకున్నారు.గతంలో చంద్రబాబు నాయుడు ఇదే పని చేశారు. కానీ 2019లో ప్రజలు అతన్ని తిరస్కరించారు. అవసరమైతే మేయర్ పదవిని వదులుకోవడానికి నేను సిద్ధమే కానీ జగన్ మోహన్ రెడ్డిని వదులుకోటానికి నేను సిద్ధంగా లేను అని అన్నారు.నన్ను గద్దె దింపటానికి కూటమి ప్రభుత్వం ఎన్నో కుట్రలు పన్నుతుంది.ప్రభుత్వ పెద్దలను చూసుకొని కొంతమంది అధికారులు వ్యవహరిస్తున్న తీరు భవిష్యత్తులో తప్పక సమాధానం చెప్పే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. నా మీద కేసులు పెట్టాలని నన్ను స్థిరపరచాలని కూటమి ప్రభుత్వం చూస్తుంది.

ఇప్పటికే నా మీద 2 కేసులు పెట్టారు. నేను ఒక సామాన్య కుటుంబంలో పుట్టాను మా నాన్న ఒక మునిసిపల్ కార్పొరేషన్ లో ఉద్యోగి. అలాంటి వ్యక్తిని నాలుగు సంవత్సరాలు మేయర్ గా పనిచేశాను. దానికి నేను చాలా గర్వ పడుతున్నాను. నేను నా మేయర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు వ్యాఖ్యానించారు. కలెక్టరికి ఈరోజు నా రాజీనామా లెటర్ ను పంపుతున్నాను అని తెలిపారు.పి.వి.కె కూరగాయల మార్కెట్ పేరును మార్చాలని చూస్తే సహించే ప్రసక్తే లేదని అన్నారు..ఈరోజు నుంచి నేను ప్రజల పక్షాన పోరాడుతానని స్పష్టం చేసారు.

## మంత్రి లోకేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న విద్యార్థిని



గుంటూరు మేజర్ న్యూస్: స్వర్ణాంధ్ర –స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ పోటీలలో కేకే ఎం.పీ.ఎల్. హై స్కూల్ 9వ తరగతి విద్యార్థిని ఎస్ శ్రావణి ప్రథమ బహుమతి సాధించింది. ఈ బహుమతిని విద్యాశాఖ మంత్రి లోకేష్ చేతుల మీద అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.టి.ఎం.సి కమిషనర్ పాల్గొనడం జరిగింది. మంత్రి విద్యార్థిని, ప్రధానోపాధ్యాయులు దర్యావలీని ప్రత్యేకంగా అభినందించారు.

## స్వామి సేవలో ఏపీ ఉప లోకాయుక్త న్యాయమూర్తి దంపతులు



పెదకాకాని మేజర్ న్యూస్:– పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవాలయానికి శనివారం ఏపీ ఉప లోకాయుక్త న్యాయమూర్తి పి.రంజని దంపతులు విచ్చేశారు. ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్, అర్చక స్వాములు వేద మంత్రోచ్ఛారణల నడుమ, మేళ్ళతాళాలతో సాదర స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణల అనంతరం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక అభిషేకము కుంకుమ పూజలలో దంపతులు పాల్గొన్నారు. అర్చక స్వాములు, వేద పండితుల వేద ఆశీర్వచనం అనంతరం దంపతులకు శ్రీ స్వామి వారి శేష వస్త్రములతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదములను అందజేశారు.

## లడ్డు ప్రసాదంల నిల్వకు స్టీల్ ట్రేలు బహుకరణ



శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవాలయానికి మాచర్లకు చెందిన మాదాసు చిన్న సాంబశివరావు, సుబ్బలక్ష్మి దంపతులు, పెద్ద కుమారుడు శివకృష్ణ భార్య దేవిక దంపతులు, చిన్న కుమారుడు ప్రేమ్ శంకర్,మనవళ్లు అక్షయ్, వేదాంక్ కుటుంబ సభ్యులతో కలసి దేవస్థాన లడ్డు, ప్రసాదముల నిల్వ ఉంచుటకు రూ.2,25,000లు విలువ కలిగిన 30 స్టీల్ ట్రేలను ఉప కమిషనర్ గోగినేని లీల కుమార్ కార్యాలయం నందు అందజేసినట్లు తెలిపారు. అనంతరం దాతలకు ప్రత్యేక దర్శనము, ఆలయ వేద పండితులు, అర్చకులచే వేద ఆశీర్వచనములు చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదము, చిత్రపటం అందజేసినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్న ప్రసాదము నకు, గోశాల నిర్వహణకు దాతల సహాయ సహకారాలు అందించ వలసినదిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ రామారావుకు టీడీపీ నేతలు పరామర్శ



నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్: రొంపిచర్ల మండలం, కొనగంచివారిపాలేనికి చెందిన మాజీ ఎంపీపీ మొండితోక రామారావు అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నారు. విషయం తెలుసు కున్న టీడీపీ నేతలు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవీంద్ర, గాడిపర్తి సురేష్, దండ శివరామకృష్ణ, వెంపరాల ఖాసిం తదితరులు శనివారం ఆస్పత్రికి వెళ్లి రామారావును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ భారీ ర్యాలీ

- టీడ్కో గృహాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- అర్హులైన వారికి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి
- అర్జీదారులతో కలెక్టర్ అరుణ్ బాబుకు వినతిపత్రం అందజేత



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో భాగంగా అర్హులైన పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు కేటాయించి, నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో అర్జీదారులతో కలిసి నరసరావుపేట పట్టణంలోని కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా నిలిచిన టిడ్కో గృహాలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు నిజమైన లబ్ధిదారులకు వాటిని అందించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సూపర్ సిక్స్ తో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం.. వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. తల్లికివందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం వంటి పథకాలు నేటికీ కరపత్రాలకే పరిమితం అయ్యాయని ఆరోపించారు. అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని ప్రగల్భాలు పలికిన, ఎక్కడా మాట నిలబెట్టుకన్న దాఖలాలు లేవని చెప్పారు. ఇప్పటికైనా స్పందించి కూలీలకు 200 రోజుల పనిదినాలు కల్పించి, వలసలు అరికట్టాలని కోరారు. ప్రభుత్వం తమ హామీలను అమలు చేయని పక్షంలో సీపీఐ, వామపక్షాలు, ప్రజలతో కలిసి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ పి.అరుణ్ బాబుకు అందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శులు షేక్.హుస్సేన్, కాసా రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు, వినుకొండ, చిలకలూరిపేట, మాచర్ల, పెదకూరపాడు అసెంబ్లీ ఇంఛార్జి కార్యదర్శులు బూదాల శ్రీనివాసరావు, తాళ్లూరి బాబూరావు, శ్రీనివాసరెడ్డి, మహంకాళి సుబ్బారావు, మునుగోడు శ్రీనివాసరావు, పవన్ కుమార్, వైట్కదన వెంకట్, రంగయ్య, పత్తిపాటి నాగరాజు, మాచర్ల బాబూరావు, కారంపూడి సైదా, నాగమణి, రామారావు, రైతు సంఘం నేతలు ఉలవలపూడి రాము పాల్గొన్నారు.

## పారిశుధ్యం పరిశుభ్రత ప్లాస్టిక్ వస్తువులపై అవగాహన కల్పిస్తూ ఏమని గ్రామంలో భారీ ర్యాలీ






దుగ్గిరాల మేజర్ న్యూస్ ప్రజల్లో అవగాహన కల్పించేం దుకు దుగ్గిరాల మండల పరిధిలోని ఏమని గ్రామంలో శుక్రవారం పారిశుధ్య పరిశు భ్రత తడి చెత్త పొడి చెత్త వినియోగం ప్లాస్టిక్ వస్తువుల పై అవగాహన కల్పించే కార్య క్రమంలో భాగంగా పెద్ద ఎత్తున మానవహారం ర్యాలీ నిర్వహించారు. దుగ్గిరాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాసరావు ఈవో పి ఆర్ డి కె జవహర్లాల్ నెహ్రూ, ఈమని పంచాయతీ సెక్రెటరీ ఏ .రామకుమార్ ఎంపీపీ షేక్ జబీ న్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కే. సం నేని శ్రీ అనిత, గ్రామ సర్పంచ్ ఉజ్వల హరిణి ,మండల ఉపా ధ్యక్షురాలు పసుపులేటి సాయి చైతన్య,ఎంపిటిసి జి . బుల్లెమ్మాయి జనసేన మండల పార్టీ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస రావు సచివాలయ సిబ్బంది పాల్గొని గ్రామంలో పారిశుధ్యం, పరిసరాల పరిశు భ్రత పట్ల ప్రజల్లో మార్పు ఎంతో అవసరం ఉందని వివరించారు. .ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామంలో పాఠశాల విద్యార్థు.లు అధికారు లతో ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు .ప్లాస్టిక్ వస్తువులపై ప్రజలకు అవగాహన ,మురుగు కాలువలో పూడిక తీయడం తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం ,వర్మి కంపోస్ట్ గురించి ప్రజలకు వివరించారు. కరపత్రాలను. పంపిణీ చేశారు .తడి చెత్త పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి అధికారి ఏ శ్రీనివాసరావు ఎంపీపీ షేక్ జబీన్ దేశం పార్టీ అధ్యక్షురాలు కేశవనేని శ్రీ అనిత గ్రామ సర్పంచ్ శ్రీ వాణి ఉజ్వల హరిణి ఉపాధ్యక్షురాలు సాయి చైతన్య తో పాటు పలువురు సచివాల సిబ్బంది పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో సర్వసభ్య సమావేశం



సత్తెనపల్లి మేజర్ న్యూస్: మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం యాలవర్తిపాటి పార్టీ షేక్ జై బున్ బీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 2025-26 సంవత్సరంలో చేయవలసిన పనులు గురించి అధికారులు వివరించి చెప్పారు. అనంతరం తమ శాఖల ద్వారా జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలిపారు. హౌసింగ్ లో ఇండ్లు నిర్మించుకున్న బీసీ ఎస్సీ వర్గాల చెందిన వారికి 50000, ఎస్టీలకు 75000 అదనపు సహాయం చేసే విషయం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.శ్రీనివాస్ రెడ్డి ఆయా శాఖల అధికారులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర గ్రామసభలు




సత్తెనపల్లి మేజర్ న్యూస్: మండలం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల నందు ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర గ్రామసభ కార్యక్రమం చేపట్టారు. అన్ని గ్రామపంచాయతీలు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్లు పరిసరాల పరిశుభ్రత, సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వస్తువులను నిషేధిస్తూ తీర్మానం చేశారు. గ్రామ ప్రజలకు ఆయా విషయాలపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు ఇతర గ్రామ స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. భట్లూరు గ్రామపంచాయతీ నందు జరిగిన కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి శ్రీనివాస్ రెడ్డి , ప్రత్యేక పరిశీలకులు పి.శ్రీనివాసరావు, జిల్లా ప్రజా పరిషత్ గుంటూరు వారు పాల్గొ న్నారు. మండల విస్తరణ అధికారి ఏ శ్రీనివాస్ రెడ్డి పలు గ్రామా లలో గ్రామసభలలో పాల్గొన్నారు. భావన ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ కూడా గ్రామ సభలలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

# ప్లాస్టిక్ నిషేధిద్దాం పల్నాడు కలెక్టర్



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : ప్లాస్టిక్ ని నిషేధిద్దామని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అన్నారు. రాజుపాలెం మండలం, నెమలిపురిలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ని నిషేధిద్దాం పునర్వినియోగ వస్తువులను ప్రోత్సాహించాలన్నారు.సచివాలయం సిబ్బంది వారి వారి సామాగ్రిని జూట్ బ్యాగులు లో తీసుకురావాలని ఆయన సూచించారు. ప్రజలు స్వచ్ఛత కార్యక్రమాన్ని అర్థం చేసుకొని పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలన్నారు. చెత్తను ఎక్కడ%శ%టే అక్కడ పార వేయకుండా చెత్త సేకరణకు వచ్చిన వారికి అందజేయాలన్నారు. అనంతరం అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భాస్కర రెడ్డి, మండల రెవెన్యూ అధికారి దుర్గేష్ , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 6 వ డివిజన్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం..



**గుంటూరు మేజర్ న్యూస్ :**

ప్రతి నెల మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గుంటూరు ఆరవ డివిజన్ కార్పొరేటర్ పోతురాజు సమత ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది, అడ్మిన్ సెక్రటరీస్ శానిటేషన్ వర్కర్స్ మున్సిపల్ స్కూల్ పిల్లలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డివిజన్ లో మొక్కలు నాటారు. శానిటేషన్ వర్కర్స్ తో కలిసి క్లీనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. డివిజన్ లోని పలు ప్రాంతాలలో ర్యాలీ లాగా బయలుదేరి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను జీఎంసి సిబ్బందితోపాటు విద్యార్థులతోనూ నగర పోరులతోనూ చేయించారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని పలు వురువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## వర్గీకరణ పేరుతో దళితులను విభజించవద్దు డాక్టర్ గోదా జాన్ పాల్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు

నరసరావుపేట మేజర్ న్యూస్ :

ఎస్సీ వర్గీకరణ పేరుతో ఎస్సీలను విభజిస్తూ రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ ఫలాలను విభజించే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని పార్లమెంట్లో చట్టం చేయకుండా గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఖాతరు చేయకుండా ఎంపారికల్ డేటా సేకరించ కుండా వర్గీకరణ పేరుతో దళితులను విభజిస్తే కూటమి ప్రభుత్వానికి తిప్పలు తప్పవని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ హెచ్చరించారు ఈ సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంలోని మాల మహానాడు కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ 2004లో రాష్ట్ర ప్రభుత్వాలకు వర్గీకరణ చేసే అధికారం లేదని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు అలాగే గత సంవత్సరం ఆగస్టు ఒకటి ఎంపారికల్ డేటా లేకుండా సమగ్ర వెనుకబడిన వర్గాలను గుర్తించకుండా వర్గీకరణ చేయవద్దని సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనలను కూడా పక్కనపెట్టి నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో కమిషన్ వేసి హడావుడిగా హిందూ మాలలను క్రైస్తవమాలలుగా, కొన్ని చోట్ల హిందూ మాదిగలగా మరికొన్నిచోట్ల అరవమాలలుగా చిత్రీకరించి మాలల జనాభాను




తగ్గించే ప్రయత్నాలు రాష్ట్ర ప్రభుత్వం చేయటం దారుణమని ఎస్సీల జనాభా లెక్కలు తేల్చకుండా ఉన్న రిజర్వేషన్స్ను పెరిగిన జనాభా ప్రకారం పెంచకుండా ఉన్న రిజర్వేషన్స్ ను విభజించి పరిపాలించే సిద్ధాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వం మానుకోకపోతే ఎన్నో ఇబ్బందులను కూటమి ప్రభుత్వం ఎదురుకోవాల్సి వస్తుందని, ప్రస్తుతం సుమారు 70 లక్షలు ఉన్న మాలాలను సోషల్ మీడియాలో కేవలం 40 లక్షలు గా చూయిస్తూ 15% రిజర్వేషన్లలో మాలలకు 7.5 గా వస్తున్న వాటిని తిప్పి కొట్టే దిశగా ప్రభుత్వం పనిచేయాలని, తెలంగాణలో మాదిగలకి మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ల వర్గీకరణ పూర్తి రాజ్యాంగ విరుద్ధమని ఈ రాష్ట్రంలో రాజీవ్ రంజాన్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక ఏడైనాప్పటికీ ఆ కమిషన్ వ్యతిరేకించిన తీరును ప్రభుత్వం పరిశీలించి వర్గీకరణ విషయం పార్లమెంటు ద్వారా చట్టం చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలని అలా కాకుండా ఒంటెద్దు పోకడలతో రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేస్తే మాలలు తిరగబడతారని తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ అలాగే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ అధినేత మందా కృష్ణ మాదిగ ఎస్సీలలో మాలలు కాక మిగిలిన ఉప కులాలపై కపట ప్రేమ చూపిస్తున్న అతను ఎందుకు ఎమ్మెల్సీలు లో ఆ ఉప కులాల పేర్లు ప్రతిపాదన పెట్టలేదని దీనిని బట్టి వారిపై ఏ పాటి అభిమానం ఉందో ఎస్సీల్లోని మిగిలిన ఉపకులాలు తెలుసుకోవాలని బిజెపికి ఆర్ఎస్ఎస్ కు అనుబంధంగా పనిచేస్తున్న మందకృష్ణ అలో చనలు మాదిగ సోదరులు తెలుసుకొని ఉన్న రిజర్వేషన్ పెంచేదిశగా, ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ ఇచ్చే దిశగా ప్రభుత్వాలు పనిచేయటానికి కలిసి పోరాటానికి రావాలని, అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ జోలికొస్తే వాటి అంతం మాలల పంతం తో పని చేస్తామని ప్రభుత్వం ను హెచ్చరించారు .

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర నిర్మాణానికి కృషి చేద్దాం

**- మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు**

పిడుగురాళ్ల మేజర్ న్యూస్: పిడుగురాళ్ల పట్టణంలో పురపాలక సంఘ కార్యాలయం ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదేశానుసారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా ప్రజల అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించారు. అలాగే పిడుగురాళ్ల పురపాలక సంఘ అధికారుల ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను స్వస్తి పలుకుదాం, గుడ్డ సంచి లేదా నారసంచిని వాడుదాం, పరిసరాలు పరిశుభ్రత తోనే చక్కని ఆరోగ్యం సొంతం అవుతుందని మున్సిపల్ కమిషనర్ పి శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రధాన కోడళ్ళలో ఉన్న వ్యాపార దుకాణాదారులు, చిరు వ్యాపారులకు అవగాహన పరుస్తూ.. మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరిస్తూ.. పరిసరాలను శుభ్రం చేసుకోవడం అందరి



బాధ్యత అని పిలుపునిచ్చారు. అందరూ బాధ్యతగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డవల్లి సర్వేశ్వరరావు, కనిగిరి శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు పాండురంగ, అమీర్ అలీ, ఫరీద్ మేస్త్రి, పిల్లి చెన్నారావు, వర్ల రత్నం, కొక్కెర కొండలు, పెద్ద మాణిక్యరావు, జనసేన, బీజేపీ నాయకులు, పట్టణ పేదరిక నిర్మూలన వ్యవస్థ మెప్మా అధికారులు, శ్రీనివాసరావు రాయల్, ఆర్పీలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సేవలో పాల్గొన్న కలెక్టర్ అరుణ్ బాబు



రాజుపాలెం మేజర్ న్యూస్ : ప్రజలందరి భాగస్వామ్యంతో మన గ్రామాన్ని శుభ్రమైన గ్రామంగా తయారు చేసుకుందాం అని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. శనివారం నెమలిపురి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర %-% స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా తొలుత పెద్ద నెమలిపురి గ్రామంలో స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం ఖాళీ స్థలంలో అధికారులతో కలిసి చెత్తను ఊడ్చి కలెక్టర్ శుభ్రం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల



మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి నెల ఒక్కొక్క థీమ్ తో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. తడి చెత్త, పొడి చెత్త లను వేరు చేయడం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. చెత్తను బయట పడేయకుండా ప్రతి ఇంట్లో తడి, పొడి చెత్తలను వేరు చేసి సంబంధిత డస్ట్బిన్ లలో వేసి పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటికి వచ్చినపుడు అందజేయాలని కలెక్టర్ ప్రజలను కోరారు.తడి, పొడి చెత్తలను వేరు చేస్తేనే ప్రాసెసింగ్ చేయొచ్చన్నారు. సేకరించిన చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో కంపోస్టు, వర్మీ కంపోస్ట్ ఎరువులను తయారు చేసి వాటిని అమ్మి సంపద సృష్టిస్తారన్నారు.. ఈ విధంగా చేయడం ద్వారా మన ద్వారా ఏర్పడిన చెత్తను మనమే సంపద లాగా సృష్టించడం జరుగుతోందన్నారు.అదే విధంగా వీధులను కూడా శుభ్రంగా ఉంచేలా పంచాయతీ బాధ్యత తీసుకోవాలని, గ్రామస్థులందరూ పరస్పర సహకారంతో తమ గ్రామాలను శుభ్రంగా ఉంచుకునేందుకు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. మన ఊరు, మన ఇల్లు, మన వీధిని శుభ్రంగా ఉంచుకోవాలనే సంకల్పం ప్రజలలో ఉండాలన్నారు.శుభ్రంగా లేకపోతే వైరస్, బ్యాక్టీరియా ల ద్వారా అంటువ్యాధులు సోకే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.. గ్రామ పంచాయతీలో ఆయా వీధుల్లో నివసించే ప్రజలు ఒక చిన్న గ్రూప్ గా ఏర్పడి తమ వీధిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి "స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర"కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాష్ట్రమంతటా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు.గ్రామమును శుభ్రంగా ఉంచుకోవడానికి అందరూ పని చేశారని కలెక్టర్ గ్రామస్తులను అభినందించారు. పెద్ద నెమలిపురి లో పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన ఉందని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి అవార్డులు పొందాలని కలెక్టర్ ప్రోత్సహించారు.అనంతరం క్లాప్ మిత్రా లకు కలెక్టర్ అరుణ్ జనపనారతో చేసిన సంచులు రిన్ సబ్బు,బాత్ సోప్,కొబ్బరినూనె తదితర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నెమలిపురి దుర్గేశ్వరరావు, ఎంపీడీవో జి .వెంకట సత్యనారాయణ, మండల స్పెషల్ ఆఫీసర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం అని అందరు గుర్తించాలి: చీఫ్ విప్ జీవీ





వినుకొండ మేజర్ న్యూస్

రాష్ట్రంలో ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రతను బాధ్యతగా తీసుకోవాలని, 120 మైక్రాన్ల కంటే పలచని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. భారతదేశ చరిత్రలోనే చెత్తమీద పన్ను వేసిన చెత్త ప్రభుత్వ, చెత్త ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోయిన జగన్ 123 మున్సిపాల్టీల్లో 85లక్షల టన్నుల చెత్తను వదిలేసి పోయారని ధ్వజమెత్తారు. ఈ అక్టోబర్-2నాటికి ఆ చెత్త మొత్తాన్ని శుభ్రం చేయడం, వ్యర్థాల నుంచి సంపదసృష్టించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారన్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. శనివారం ఈ మేరకు వినుకొండ పట్టణంలోని 27వ వార్డు హనుమాన్ నగర్ ప్రాథమిక పాఠశాల వద్ద శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ వినుకొండ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ చెత్తకుప్పలు పేరుకుంటే అపరిశుభ్రత, బాక్టీరియా పెరిగి ప్రజల ఆరోగ్యం పాడవుతుందన్నారు. అందరు కలసి క్లీన్ ఆంధ్రా-గ్రీన్ ఆంధ్రాగా తీర్చిదిద్దాలని 120మైక్రాన్లకంటే తక్కువ పలచని ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వాడకూడదని తీర్మానించుకోవాలని కోరారు. మట్టిలో కలిసిపోయే బయో డీగ్రేడబుల్ మెటీరియల్ మాత్రమే వాడాలని.. వ్యాపారులు కూడా అలాంటి ఉత్పత్తులే అమ్మాలి అని విజ్ఞప్తి చేశారు. ఇదే సందర్భంగా చెత్త పన్ను తీసి వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు చీఫ్‌విప్ జీవీ. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**నకరికల్లు మేజర్ న్యూస్**

శనివారం మండల స్పెషల్ ఆఫీసర్ హీరాలాల్ డి ఆర్ డి ఏ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్, నకరికల్లు మండలం తురకపాలెం గ్రామ పంచాయతీలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్లాస్టిక్ నిషేధ ఆంధ్ర ప్రదేశ్ని నిర్మించాలని గ్రామస్తులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో నాగోతు దాసయ్య మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి కాశయ్య పంచాయతీ ల విస్తరణ అధికారి, పంచాయతీ కార్యదర్శి శులు జగదీష్, కొమ్మువరపు అప్పారావు ఇతర శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..ముందుగా గ్రామసభ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు

### మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన

## వైసీపీ రాష్ట్ర వైద్యుల వింగు అధికార ప్రతినిధి

### డా "చింతలపూడి అశోక్ కుమార్



పిడుగురాళ్ల మేజర్ న్యూస్: గురజాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైద్యుల వింగ్ అధికార ప్రతినిధి డా" చింతలపూడి అశోక్ కుమార్ ఈ సందర్భంగా డా" చింతలపూడి అశోక్ కుమార్ మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర డాక్టర్స్ అధికార ప్రతినిధిగా తన నియామకానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరంతరం పార్టీ కోసం పనిచేయడం జరుగుతుందని తెలిపారు.

### సహజ వనరులను సక్రమంగా సద్వినియోగం చేయాలి

**గుంటూరు**, మేజర్ న్యూస్

వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ, గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని శనివారం గుంటూరు కలెక్టరేట్ డి ఆర్ సి మీటింగ్ హాలులో నిర్వహించారు. కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ సంస్థ చే ఎంపిక చేయబడి భారత ప్రభుత్వం చే ధ్రువీకరించబడిన వినియోగదారుల హక్కుల దినోత్సవము సందర్భంగా ఎంపిక చేసిన అంశం "సస్టైనబుల్ లైఫ్ స్టైల్ / స్థిరమైన జీవన శైలి అంటే ఏమిటి? అనే అంశంపై వేడుకలు నిర్వహించారు.. సస్టైనబుల్ లైఫ్ స్టైల్ అంటే పర్యావరణ క్షీణతను తగ్గించే విధంగా సహజ వనరుల వినియోగం, కార్బన్డయాక్సైడ్ ఉద్గారాలు, వ్యర్థాలు ,కాలుష్యం ని తగ్గించే జీవన విధానం. ఈ విధానాన్ని అవలంబించడం ద్వారా సామాజిక-ఆర్థిక అభివృద్ధి , అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలను అందించవచ్చు అని ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా పౌర సరఫరాల అధికారి, కోమలి పద్మ తెలిపారు. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్, యన్. పూర్ణ చంద్ర రావు మాట్లాడుతూ మనము రోజువారీగా ఇంటి నందు ఉపయోగించే వస్తువులు అనగా కాఫీ, టీ, ధరించే దుస్తుల వరకు సేంద్రీయ ఉత్పత్తులను ఎంచుకోవడం వల్ల వన్యప్రాణులు, పర్యావరణం పై తక్కువ ప్రభావం పడుతుంది.స్థానిక జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్ చదలవాడ హరిబాబు మాట్లాడుతూ మనం కొనుగోలు చేసే ప్రతి ఉత్పత్తి పై పర్యావరణ పాదముద్ర ఉంటుంది. తయారీకి ఉపయోగించే పదార్థాల నుండి తయారీ సమయంలో విడుదలయ్యే కాలుష్యం వరకు మరియు దాని జీవిత చివరలో రీసైకిల్ లేదా కంపోస్ట్ చేసేవరకు పర్యావరణం పై ప్రభావం ఉంటుంది. సింగిల్ యూజ్ వాటర్ బాటిల్స్, బ్యాగ్లు, స్ట్రాలను ఉపయోగించకండి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నుండి పునర్వినియోగ ప్లాస్టిక్ కి మారాలని తెలిపారు. .ఈ కార్యక్రమ వానికి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, కోమలి పద్మ , అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ యన్ పూర్ణ చంద్ర రావు , సివిల్ సర్జన్ బ్యాక్టీరియాలజిస్ట్, డాక్టర్. శోభ రాణి , జిల్లా తూనికలు కొలతల ఇన్స్పెక్టర్, సునీల్ రాజు, స్థానిక జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్, చదలవాడ హరిబాబు పాల్గొన్నారు.

### ఘనంగా జెమ్స్ పబ్లిక్ స్కూల్ "కేజీ గ్రాడ్యుయేషన్" డే వేడుకలు.





**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**

జెమ్స్ పబ్లిక్ స్కూల్ నందు అంత ర్జాతీయ స్థాయి ఇంటర్నేషనల్ బాకలా రియేట్ విద్యావిధానంలో ప్రీ ప్రైమరి విద్యను ముగించుకుని ప్రైమరి విద్యకు, ప్రవేశం పొందుతున్న విద్యార్థుల గ్రాడ్యు యేషన్ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రేడ్ 1 నుండి గ్రేడ్ 2 కు ప్రవేశించనున్న 2024 25 విద్యాసంవత్సరానికి సంబంధించి 64 మంది విద్యార్థులను అభినందిస్తూ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్న జాయ్ సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. క్లిష్ట పరిస్థితులలో దృఢమైన సంకల్పం గల వ్యక్తులు సమస్యను అధిగమించి ముందుకు సాగుతారన్న స్ఫూర్తి వంతమైన నేపథ్యంతో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపల్ ప్రసన్న జాయ్ మాట్లాడుతూ, చదువులో గొప్పగా రాణించాలంటే విద్యార్థులు సంతోషంగా ఉండాలని అన్నారు. విద్యాప్రమాణాలు, క్రమశిక్షణతో జెమ్స్ పబ్లిక్ స్కూలు అందించు విద్య వారిని ఇష్టపడి చదువుకునే మార్గంగా నిలుస్తుందని తెలిపారు. పిల్లలపై మానసిక ఒత్తిడిని తగ్గించి, విషయ పరిజ్ఞానం, ఇండిపెండెంట్ థింకింగ్, సెల్ఫ్ లెర్నింగ్ వంటి నైపుణ్యాలను విద్యావిధానం అలవరుస్తుందని వివరించారు. విద్యార్థులలో మేథో సంపత్తిని మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని రకాల విద్య బోధనలను అందిస్తున్నట్లు వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జెమ్స్ పబ్లిక్ స్కూల్ మేనేజర్ మనోహర్ రెడ్డి, తరగతి ఉపాధ్యాయులు రైజా, ఛాయా, నీలిమ, రేవతి, కోఆర్డినేటర్ రుబీనా, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వస్తువు కొనుగోలు వినియోగదారుని హక్కు

### పిడుగురాళ్లలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం




పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో శనివారం జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు డ్వాక్రా గ్రూప్ మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ, సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు వినియోగదారులేనని, మనం కొనుగోలు చేసిన ప్రతి వస్తువు యొక్క నాణ్యతను పరిశీలించాలని, నాణ్యత సక్రమంగా లేనిపక్షంలో వినియోగదారుల సంఘానికి తెలియజేయాలని కోరారు. మనం కొనుగోలు చేసే ప్రతి వస్తువు నాణ్యతతో కూడిన ఉండాలని డ్వాక్రా మహిళలకు సూచించారు. నాణ్యతతో కూడిన వస్తువును కొనుగోలు చేయడం మన హక్కు అని తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక 25వ వార్డులో ర్యాలీ నిర్వహించారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే ఆరోగ్యకరమైన సమాజం

### పశు సంవర్ధక శాఖ అధికారి కాంతారావు.

**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :**

ప్రజల భాగస్వామ్యంతో..పరిశుభ్రమైన,ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చునిపశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారి కాంతారావు తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారము జరిగే స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమం సందర్భంగా మాదల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా తొలుత స్వచ్ఛతా ప్రతిజ్ఞను చేయించారు. పరిసరాల పరిశుభ్రత అవగాహనలో భాగంగా చీపురును చేతపట్టి రోడ్డును ఊడ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. స్వచ్ఛతతో కూడిన సమాజ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమములో పంచాయతీల విస్తరణాధికారి రూపవతి, పంచాయతీ కార్యదర్శి శివాజీ సచివాలయ సిబ్బంది, సయ్యద్ బాబు, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# అజ్ఞాతంలో ఉన్న వ్యాపారస్తుడు పెరుమాళ్ళ రాజేష్

## - ఆందోళనలో బంగారు బిస్కెట్ల డిపాజిట్ దారులు

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్**

పిడుగురాళ్లపట్నానికి చెందిన బంగారు బిస్కెట్ల వ్యాపారి పెరుమాళ్ళ రాజేష్ గత వారం రోజులుగా అజ్ఞాతంలో ఉండటంతో డిపాజిట్ దారులు ఆందోళన చెందుతున్నారు. దీంతో పెరుమాళ్ళ రాజేష్ వాయిస్ మెసేజ్ ద్వారా తాను దుబాయిలో ఉన్నానని తనకు రావలసిన డబ్బు హవాలాలో చిక్కుకోవడం మూలంగా ప్రక్కకు తప్పుకున్నానని రెండు నెలల్లో వచ్చి అందరి డిపాజిట్లు తిరిగి చెల్లిస్తానని తెలియజేయడం జరిగింది. శుక్రవారం నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన" పిడుగురాళ్లలో బంగారు వ్యాపారి దివాలా" శీర్షికతో వార్త ప్రచురితమైన విషయం విదితమే. దీంతో వ్యాపారి పెరుమాళ్ళ రాజేష్ ఒక ప్రకటనలో తాను ఇండియాలో ఉన్నానని తిరిగి తొందరలో అందరికీ డిపాజిట్లు చెల్లిస్తానని ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. చిత్రవిచిత్రమైన వ్యాపారి రాజేష్ ప్రవర్తనతో ఆందోళన చెందిన డిపాజిట్ దారులు స్థానిక శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావును కలిసి తమకు న్యాయం చేయవలసిందిగా కోరారు. ఆయన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. డిపాజిట్ దారులు అందరూ స్థానిక వాసవి కళ్యాణ మండపము నందు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ భవనాసి ఎల్లారావు ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ కొత్త చిన్న వెంకట సుబ్బారావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు, తదితరులు సమావేశంలో పాల్గొన్నట్లు విశ్వసనీయ సమాచారం. శనివారం పెరుమాళ్ళ రాజేష్ పేరుతో సంతకము లేని ఒక ప్రకటన విడుదల సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టింది.



అయితే డిపాజిట్ దారులు అతనికి కోవర్టులు గా కొంతమంది వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై పిడుగురాళ్ల పట్టణంలో ఒకే సామాజిక వర్గానికి చెందినటువంటి వ్యక్తులు భారీ ఎత్తున డిపాజిట్లు చేయటం ఏ విధమైన డాక్యుమెంటేషన్ లేకపోవడంతో తమ డబ్బులు ఎట్లా వస్తాయో అని వారి కుటుంబ సభ్యులలో ఆందోళన మొదలైంది. అయితే విశ్వసనీయ సమాచారం ప్రకారం బంగారు వ్యాపారి దుబాయిలో కొంత స్థిరాస్తి ఏర్పాటు చేసుకున్నట్లు, అక్కడి నుంచే వ్యాపార లాబాదేవీలు నిర్వహిస్తున్నట్లు మరింత సమాచారం వరకు తదుపరి సంచకలో చదవండి.

# స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

## - మున్సిపల్ కమిషనర్ పి శ్రీధర్



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం బీసీ , ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ కులములకు తీపి వార్త. 2024-25 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కార్పొరేషన్లకు సంబంధించిన లబ్ధిదారులకు బిసి కార్పొరేషన్ వివిధ పథకముల ద్వారా సబ్సిడీ మంజూరు చేయుటకు గాను, దరఖాస్తుదారులు AP-OBMMS ద్వారా వారి పేరును ఆన్లైన్ లో నమోదు చేసుకొనుటకు తేదీ 10.03.25 నుండి 22-03-2025 వరకు అవకాశం కల్పించబడినది. మన పిడుగురాళ్ల మున్సిపాలిటీకి వచ్చి.వివరాలు : బీసీ కార్పొరేషన్ -31 ఇబిసి కార్పొరేషన్-4 కమ్మ కార్పొరేషన్-8రెడ్డి కార్పొరేషన్-10 ఆర్య వైశ్య కార్పొరేషన్-4 క్షత్రియ కార్పొరేషన్- బ్రాహ్మణ కార్పొరేషన్-2 మొత్తం -59 ఎవరెవరు నమోదు అర్హులు బిసిలందరూ దరఖాస్తు చేసుకొనవచ్చును.అలాగే ఇబిసి కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, కమ్మ కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, రెడ్డి కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, ఆర్య వైశ్య కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, క్షత్రియ కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, బ్రాహ్మణ కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు. బీసీ కార్పొరేషన్, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ మరియు బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ ఋణముల మంజూరుకు నియమ నిబంధనలు అన్ని వనరులు కలుపుకుని పట్టణ ప్రాంతము వారి ఆదాయము రూ.1,03,000/- గ్రామీణ ప్రాంతము వారి ఆదాయము రూ.81,000/- లేదా అంతకంటే తక్కువగా ఉండవలెను. 21 నుండి 60 సం. ల మధ్య వయసు గలవారు అర్హులు. తెల్ల రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం , ఆదార్ కార్డు తప్పనిసరిగా కలిగి యుండవలెను. ఒక కుటుంబము యొక్క తెల్ల రేషన్ కార్డు నందు ఒక్కరు మాత్రమే లబ్ధి పొందుటకు అర్హులు. వ్యవసాయ సంబంధ కార్యక్రమాలు, పరిశ్రమలు, చిన్న తరహా వ్యాపారము, సేవలు, రవాణా విభాగము వంటి సెక్టార్లకు సంబందించిన యూనిట్లకు సబ్సిడీ మంజూరు చేయబడును.

# పారిశుద్ధ్యం, స్వచ్ఛత పట్ల ప్రజల్లో మార్పు రావాలి

## మంగళగిరిలోని ఎకో పార్క్ లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్

మంగళగిరి మేజర్ న్యూస్: పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మంగళగిరి నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ సమీపంలోని ఎకో పార్క్ లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పార్క్ లో చెత్తను శుభ్రంచేసి స్వయంగా చెత్తకుండీలో వేశారు.





### స్వచ్ఛత పట్ల ప్రజల్లో మార్పు తీసుకురావాలి

పారిశుద్ధ కార్మికులు ప్రజలంతా నిద్రకు ఉపక్రమించి తర్వాత వారు మేల్కొని పరిసరాలను పరిశుభ్రంగా మారుస్తారని మంత్రి ప్రశంసించారు. మంగళగిని పరిశుభ్రంగా మార్చారని కొనియాడారు. మంగళగిరి ఎకో పార్క్ బాగుందని, మరింతగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాలి. అందుకే కూటమి ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోంది. స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతాం. అందుకు కావాల్సిన చర్యలు చేపడతాం. ప్రజలకు కూడా బాధ్యత పెడితే పారిశుద్ధ్య కార్మికుల కష్టాలు తెలుస్తాయి. అప్పుడు రోడ్లపై ఇష్టానుసారంగా చెత్త వేయరు. ఇతర దేశాలకు వెళ్లినప్పుడు ఎక్కడా చెత్తవేయం. ఇక్కడ మాత్రమే ఇష్టానుసారంగా వ్యవహరిస్తాం. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి. మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ, అండర్ వాటర్, గ్యాస్, పవర్ అందుబాటులోకి వస్తే చాలా వరకు సమస్యలు తీరిపోతాయి. చెరువుల ఆధునీకరణకు దాదాపు రూ.3కోట్లు వెచ్చిస్తున్నాం. పారిశుద్ధ్యం నిర్వహణలో మంగళగిరిని నెం.1 నిలబెడతామని అన్నారు. ముఖాముఖి అనంతరం పారిశుద్ధ్య కార్మికుడు నాగార్జునను మంత్రి శాలువాతో ఘనంగా సత్కరించారు.

అంతకుముందు ఎకో పార్క్ లో వాకింగ్ చేసే మంగళగిరివాసులకు సొంత నిధులు రూ.5 లక్షలు వెచ్చించి ఉచిత ప్రవేశం కల్పించిన మంత్రి నారా లోకేష్ ను నేచర్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికుడితో మంత్రి ముఖాముఖి

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుడు ఎమ్.నాగార్జునతో మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. అతని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఊరు, ఎక్కడ పనిచేస్తున్నారని మంత్రి ప్రశ్నించగా.. తాను మంగళగిరి 16వ వార్డులో నివాసం ఉంటున్నానని, 15 ఏళ్ల నుంచి పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాని అతడు తెలిపాడు. ఎంతమంది పిల్లలు, ఎక్కడ చదువుతున్నారని అడగగా... తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని.. అమ్మాయి పదో తరగతి, అబ్బాయి తొమ్మిదో తరగతి చదువుతున్నారని, ఇద్దరినీ ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలో చదివిస్తున్నానని చెప్పాడు. ప్రభుత్వ పాఠశాలలో చదువు బాగుందని, మధ్యాహ్న భోజనం కూడా బాగా పెడుతున్నారని చెప్పాడు. మంత్రి స్పందిస్తూ.. ప్రభుత్వ పాఠశాలలను ఇంకా మెరుగుపర్చాల్సి ఉందని, మధ్యాహ్న భోజన పథకంలో మెనూ కూడా మార్చామని ఈ సందర్భంగా చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన సామాగ్రి ఏవిధంగా ఉందని, చెత్తకుండీలు ఉన్నాయా అని అడగగా.. చేతికి వేసుకునే గ్లోవ్స్ మరింత మందంగా ఉండాలని సూచించాడు. ఎకో పార్క్ లో ఇంకా ఏమేం చేస్తే బాగుంటుందని మంత్రి అడగగా.. ప్రతి ఆదివారం పిల్లలు పెద్దఎత్తున పార్క్కు వస్తున్నారని, వాకర్స్ ఆనందంగా ఉన్నారని సమాధానం ఇచ్చాడు. పిల్లలు బాగా చదవాలని, వారు ఎదిగేలోగా మంగళగిరి బాగా అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు.



# నకరికల్లు ఉమ్మర్ మసీద్ నందు ఇఫ్తార్ విందులో పాల్గొన్న సత్తనపల్లి నియోజకవర్గం మైనార్టీ నాయకులు ఎస్ ఎన్ సైదా

**నకరికల్లు మేజర్ న్యూస్**



నకరికల్లు మండలంలో నకరి కల్లు బంగ్లా గడ్డ మసీదు నందు ఉపవాసాలు ఉండే ముస్లిం సోద రులకు ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొని స్వీట్స్ అందజేసిన సత్తెనపల్లి నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎస్ఎం సైదా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పండగ సందర్భంగా ఉపవాసాలు ఉంటున్న సోదర సోదరీమణులకు అందరికీ కృతజ్ఞతలు అని ఈరోజు మా మిత్రుడు నాగుర్ పిలుపుమేరకు ఈరోజు నకరికల్లు కి రావటం జరిగిందని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ ఈ యొక్క పండగను సంతోషాలతో జరుపుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో షేక్ ఖాసిం. సైదా. సుభాని. సయ్యద్ భాష. సయ్యద్ వలి. సైదా. తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ వ్యర్థాలతో పెను ప్రమాదంలో పర్యావరణం

గుంటూరు మేజర్ న్యూస్ : మనిషి జీవితంలోకి పెను భూతంలా దూసుకొచ్చిన ప్లాస్టిక్ వ్యర్ధాలు పర్యావరణంతో పాటూ ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆందోళన వ్యక్తం చేశారు. కంటికి కనిపించని సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు మనిషి ఆరోగ్యాన్ని కబళిస్తున్నాయని ఆవేదన చెందారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గుంటూరు నగరాన్ని ప్లాస్టిక్ భూతం నుంచి విముక్తి చేద్దాం అంటూ సచివాలయం సిబ్బందితో పాటూ కూటమి నేతలతో కలిసి అయన శనివారం శ్రీనివాసరావుతోటలో ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ నియంత్రణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రజల్లోనూ , వ్యాపారస్థుల్లోనూ ప్లాస్టిక్ వినియోగ దుష్పరిణామాలపై అవగాహనా కల్పించారు. రోడ్లపై ఇష్టానురీతిలో ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్ధాలు విసిరేస్తున్నారని వాటిని తిని ఆవుల్లాంటి మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని ఆవేదన చెందారు. సంభంధిత వ్యర్ధాల సద్వినియోగంపై ప్రభుత్వం శ్రద్ద పెట్టాలని కోరారు. ప్రజావగాహన పెంపుతోనే ప్లాస్టిక్ నియంత్రణ సాధ్యమవుతుందని అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆళ్ళ హరి కోరారు. తొలుత రాఘవయ్య పార్కులోని వ్యర్ధాలను తొలగించి పరిసర ప్రాంతాల్లో మొక్కలను నాటారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గేదెల నాగరంగమణి , జనసేన నగర కార్యదర్శి షేక్ మెహబూబ్ బాషా, టీడీపీ డివిజన్ అధ్యక్షులు షేక్ నాగుర్ , బీజేపీ నాయకులు అప్పిశెట్టి రంగారావు, బియ్యం శ్రీను, రెల్లి నేత సోమి ఉదయ్ కుమార్, సచివాలయం సిబ్బంది వరలక్ష్మి, సంధ్య, కమల, బ్రాహ్మణి, లింగాచారి, ప్రభు, వెస్లీ,డోలా లక్ష్మి, దివ్య, మౌనిక, సుజాత, లక్ష్మి తిరుపతమ్మ, అనూష తదితరులు పాల్గొన్నారు.

## కోరం లేక జిల్లా పరిషత్ సమావేశం వాయిదా



**గుంటూరు, మేజర్ న్యూస్**

శనివారం జరగవలసిన జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం సభ్యుల కోరం లేకపోవడం వల్ల అజెండా అంశాలపై చర్చ నిర్వహించకుండానే జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా వాయిదా వేశారు. శనివారం మధ్యాహ్నం 2:30 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంను జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ప్రారంభించి సభ్యుల కోరం లేకపోవడంతో గంట షేపు వాయిదా వేశారు. తర్వాత మధ్యాహ్నం 3.45 సమయానికి సమా వేశాన్ని ప్రారంభించి జిల్లా ప్రజా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో 82 మంది సభ్యులు ఉన్నారని, వీరిలో 1/3 మంది సభ్యులు అనగా 27 మంది సభ్యుల హాజరైతేనే (కోరం) సభను నిర్వహించాలని పంచాయతీ రాజ్ చట్టంలో ఉందని, ప్రస్తుత సమావేశానికి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ తో కలిపి 13 మంది సభ్యులు మాత్రమే హాజరు కావడంతో నిబంధన ప్రకారం సభ నిర్వహణకు తగినంత సభ్యుల కోరం లేనందున సమావేశాన్ని వాయిదా వేస్తున్నామని ప్రకటించి, తదుపరి సమావేశం నిర్వహించే తేదీని తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రకార్ జైన్, పల్నాడు జిల్లా సంయుక్త కలెక్టర్ జి.సూరజ్ ధనుంజయ్, శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణ రావు, గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో వి.జ్యోతి బసు, ఉమ్మడి గుంటూరు జిల్లాల జడ్పిటిసిలు ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సాంకేతికతను రైతుల వద్దకు తీసుకెళ్లాలి

**న్యూఢిల్లీలోని ఐకార్ - ఐఏఆర్ఐ డైరెక్టర్, వైస్ చాన్స్‌లర్ డాక్టర్ చెరుకుమల్లి శ్రీనివాసరావు**

**విజ్ఞాన్స్ వర్సిటీ- ఐఐఓపీఆర్ ( ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్)ల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం**



**చేబ్రోలు, మేజర్ న్యూస్**

విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా అకడమియా ఇండస్ట్రీ ఫార్మర్ పార్టనర్‌షిప్స్ కాన్‌క్లేవ్‌పరిశోధనల్లో అభివృద్ధి అయిన సాంకేతికతను వ్యవహారికంగా రైతుల వద్దకు తీసుకెళ్లాలని న్యూఢిల్లీలోని ఐకార్- ఐఏఆర్ఐ ( ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్) డైరెక్టర్, వైస్ చాన్స్‌లర్ డాక్టర్ చెరుకుమల్లి శ్రీనివాసరావు అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, ఫుడ్ టెక్నాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రీ రిలేషన్స్‌ల ఆధ్వర్యంలో "అకడమియా ఇండస్ట్రీ ఫార్మర్ పార్టనర్‌షిప్స్ కాన్‌క్లేవ్"ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ- ఐఐఓపీఆర్ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్)ల మధ్య అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ పెదవేగిలోని ఐఐఓపీఆర్ డైరెక్టర్ డాక్టర్ కే.సురేష్‌కు అందజేసారు. ఈ కార్యక్రమానికి అనేక విద్యా సంస్థల ప్రతినిధులు, పరిశ్రమల ప్రముఖులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు రైతులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యూఢిల్లీలోని ఐకార్ - ఐఏఆర్ఐ డైరెక్టర్, వైస్ చాన్స్‌లర్ డాక్టర్ చెరుకుమల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు తగ్గ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం, మరియు అకడెమియా-ఇండస్ట్రీ-ఫార్మర్ మధ్య సహకారాన్ని బలపరచాలన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి సాంకేతికత, పరిశోధన, పరిశ్రమలు, రైతుల మధ్య భాగస్వామ్యం కీలకమని అభిప్రాయపడ్డారు. పరిశ్రమలు తమ అవసరాలను అకడెమిక్ సంస్థలకు తెలియజేస్తే, విద్యా సంస్థలు తగిన పరిశోధనలు చేపట్టి రైతులకు అవసరమైన పరిష్కారాలను అందించగ లవని పేర్కొన్నారు. ఇదే సమయంలో, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరి శోధకులు అధ్యయనం చేసి సమర్థవంతమైన పరిష్కారాలను తీసుకురావాలని సూచించారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఇలాంటి భాగస్వామ్య వేదిక రైతులకు నూతన మార్కెట్ అవకాశాలను కల్పించడంతో పాటు, అధునాతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచే అవకాశం కల్పిస్తుందని అన్నారు. వ్యవసాయంలో ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ మరియు టెక్నాలజీ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ విజయగాథలను పంచుకుంటూ, పరిశ్రమలతో భాగస్వామ్యం వలన ఉత్పత్తి విలువ ఎలా పెరిగిందో వివరించారు.

ఇలాంటి కార్యక్రమాలు వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు దారి చూపుతాయని, విద్యా, పరిశ్రమలు మరియు రైతుల మధ్య బలమైన సంబంధం ఏర్పడితే దేశ ఆహార భద్రత మరింత బలపడుతుందని కాన్‌క్లేవ్‌కు హాజరైన నిపుణులు అభిప్రాయ పడ్డారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంగం సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ, హైదరాబాద్ లోని ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ సీ.తారా సత్యవతి, రాజమండ్రిలోని సెంట్రల్ టొబాకో రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషు మాధవ్, పెదవేగిలోని ఐఐఓపీఆర్ డైరెక్టర్ డాక్టర్ కే.సురేష్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవ రాయలు, వైస్ చాన్స్‌లర్,కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ కలిసిన మన్నవ



**గుంటూరు, మేజర్ న్యూస్**

శనివారం టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ని కలిసి అనంతరం అమరావతిలోని వెంకటపాలెంలో టీటీడీ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొూత్సవ ఏర్పాట్లును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పరిశీలించారు.


**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



**నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు**

**సంక్రాంతి శుభాకాంక్షలు..**

www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) — బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు — గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) — స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
జి.హిరన్మాయి(కన్నల్) — నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
శేషగిరి రాజు — మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు — గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు — సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951
చెవుల రంగారావు — మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ — మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ — తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య — వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
వి.లూథర్ — నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078
జి.ఏలియా — ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు — రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ — దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు — పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు — రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ — ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ — నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ — శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి — నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
బి.గురవయ్య — వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ — రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు — దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ — వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
పి.మణికంఠ — మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ — మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు — మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు — యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
రమేష్ — క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828
రాజ్‌కుమార్ — పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్ సెల్ : 9160218268
షేక్ నాగూర్ — నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
పి.ఆనంద్ — వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు — మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ — నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600

"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.